# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

మంగళవారం 3 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 3, 2023

NALGONDA

పేజీలు : 12
PAGES




నల్లగొండలో ఐటీ హబ్‌ను ప్రారంభించి సాఫ్ట్‌వేర్ కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగులతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, కలెక్టర్ కర్ణన్

## నీలగిరి గులాబీమయం

మంత్రి కేటీఆర్ పర్యటనతో నల్లగొండ గులాబీమయమైంది. పట్టణంలో పెద్దఎత్తున స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు భారీ ర్యాలీ తీశారు. డప్పు చప్పుళ్లు, డీజే పాటల మధ్య కోలాట బృందాలు, కళాకారుల నృత్యాలు కోలాహలంగా సాగాయి. అదే ఉత్సాహంతో జనం ప్రగతి నివేదన సభలో పాల్గొన్నారు. మంత్రి కేటీఆర్ స్పీచ్‌కు కేరింతలు కొట్టారు. జై కేసీఆర్.. జై కేటీఆర్ నినాదాలు మార్మోగాయి.


మధ్య పేజీల్లో..



సీఎం కేసీఆర్ దత్తతతోనే నల్లగొండ అభివృద్ధి

కోతలరాయుడు కోమటిరెడ్డిది పూటకో మాట

మంత్రిగా ఉండి నల్లగొండకు చేసిందేమిటో చెప్పాలి

నల్లగొండను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లడమే లక్ష్యం

భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

నల్లగొండ ప్రగతి నివేదన సభలో మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి

ఐటీ హబ్ ప్రారంభోత్సవం.. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

ఐటీ హబ్‌లో ఉద్యోగులతో మంత్రి కేటీఆర్ ఇంటరాక్షన్

రానున్న రోజుల్లో మరింత విస్తరిస్తామని హామీ




నల్లగొండ ప్రగతి నివేదన సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

# నెక్స్ట్ లెవల్‌కు నల్లగొండ

## నిధులు సీఎం కేసీఆర్‌వి.. అభివృద్ధి ఘనత భూపాల్‌రెడ్డిది

### పనిచేసే ప్రభుత్వాన్ని, నేతలను ప్రోత్సహించాలి

నల్లగొండను దత్తత తీసుకుని నిధులిచ్చింది ముఖ్యమంత్రి కేసీఆర్ అయితే.. ఆ నిధులతో సొంతింటిని దగ్గరుండి నిర్మించుకున్న మాదిరిగా నల్లగొండను అభివృద్ధి చేస్తున్న ఘనత ముమ్మాటికీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిదేనని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. తాము నల్లగొండలో పర్యటిస్తుంటే ఇది నల్లగొండనేనా అన్న అభిప్రాయం కలిగిందని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కిందట సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తాము నల్లగొండలో పర్యటించి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ నల్లగొండను నెక్ట్స్ లెవల్ అభివృద్ధికి తీసుకెళ్లడమే లక్ష్యమని ప్రకటించారు. అందుకు మరిన్ని నిధులు కేసీఆర్ నుంచి మంజూరు చేయించే బాధ్యత తనదని ఈ సందర్భంగా కేటీఆర్ స్పష్టం చేశారు. నల్లగొండ అభివృద్ధి కొనసాగాలంటే భూపాల్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి సోమవారం నల్లగొండలో రూ.912 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎన్‌జీ కాలేజీ మైదానంలో నిర్వహించిన ప్రగతి నివేదన సభలో మంత్రి ప్రసంగించారు. నల్లగొండను 65 ఏండ్లుగా కాంగ్రెస్ పాలకులు వదిలేశారని, దాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు బీఆర్ఎస్ సర్కార్ కృషి చేస్తున్నదని చెప్పారు. నల్లగొండ ప్రజల కోరిక మేరకు రహదారులను బాగు చేయడంతోపాటు ఉపాధి కోసం ఐటీ హబ్‌ను సీఎం కేసీఆర్ మంజూరు చేశారని తెలిపారు. అంతకుముందు ఐటీ హబ్‌లో ఉద్యోగులు, కంపెనీల ప్రతినిధులతో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఐటీ కొలువులను చేరువ చేశామని, రానున్న రోజుల్లోమరింత మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్2 (నమస్తే తెలంగాణ)*



నల్లగొండలో ప్రగతి నివేదన సభకు హాజరై జై కొడుతున్న జనం

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

'20 ఏండ్లుగా ఒక వ్యక్తి చేతిలో ఉన్న నల్లగొండ అభివృద్ధికి నోచుకోలేదు. ఒక్క ఏడాదిలోనే సీఎం కేసీఆర్ దత్తత, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి సహకారంతో రూ.1350 కోట్ల అభివృద్ధి పనులు చేశాం. నేను ఒంటి చేతోడినని, ఏం అభివృద్ధి చేస్తాడని అవమానించారు. అవన్నీ భరిస్తూ అహర్నిషలు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా. అభివృద్ధిని జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు చేస్తున్న కోమటిరెడ్డికి రాజకీయ సమాధి కట్టాలి. నల్లగొండను పూర్తిగా అభివృద్ధి చేయాలంటే మరో రెండేండ్లు సమయం కావాలి. దానికి మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలకు విన్నవించుకుంటున్నా'

**– ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**



## గాంధీ మార్గం భావితరాలకు స్ఫూర్తి

### ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను సాధించాలి

### మహాత్ముడి జయంతి వేడుకల్లో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి


IVలో..




చిట్యాల మండలం పెద్దకాపర్తి గాంధీ గుడిలో పూజలు చేస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి